MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 10-9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# అన్నదాతల ఆందోళన

- కేసముద్రంలో రైతు వేదిక వద్ద తోపులాట
- యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు
- జిల్లాలో అట్టుడికిన నిరసనలు
- మరిపెడ బంగ్లా, మహబూబాబాద్, కురవి, కేసముద్రంలో ధర్నాలు
- మరిపెడ నేషనల్ హైవేపై నాలుగు గంటల పాటు రాస్తారోకో
- కేసముద్రంలో టోకెన్ల కోసం తోపులాట.. పలువురు రైతులకు స్వల్ప గాయాలు

2లో




# తీరు మారడం లేదు!

- ఏసీబీకి పట్టుబడుతున్నా మారని ఉద్యోగులు
- ఉమ్మడి జిల్లాలో చిక్కుతున్న అవినీతి తిమింగలాలు
- సగటున నెలకో కేసు నమోదు
- కీలకశాఖల్లో రాజ్యమేలుతున్న అవినీతి

2లో



## 7వ ఆల్ ఇండియా "ప్రిజన్ డ్యూటీ మీట్ – 2025" ను ప్రారంభించిన గవర్నర్.

**హైదరాబాద్, సెప్టెంబర్ 09:**
7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్ ః- 2025 మంగళవారం హైదరాబాద్ లోని ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ జైళ్ళ మరియు శిక్షణా సేవల విభాగం, కేంద్ర హెూంశాఖకు చెందిన బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నది.

2లో

## రహ్మాత్‌నగర్‌లో కలుషిత నీరు

**ఆందోళనలో కాలనీ వాసులు**

జూబ్లీహిల్స్, సెప్టెంబర్9: రహ్మత్‌నగర్ వీడి యో గల్లీ, గురుద్వారా ప్రాంతాల్లో కలుషిత నీటి తో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు. కొన్ని రోజులుగా డ్రైనేజీ నీటితో కలిసిన నీరు సరఫరా అవుతుండటంతో అవస్థలు పడుతున్నామని తెలిపారు. మురికి నీరు సరఫరా అవుతుందని వాటర్ వర్క్స్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. కలుషిత నీటితో వ్యాధులు ప్రబలే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు.





# అన్నదాతల ఆందోళన

**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని రైతులు యూరియా కోసం సోమవారం భారీ ఎత్తున ఆందోళనలు చేపట్టారు. అన్నదాతల ధర్నాతో మరిపెడ బంగ్లా అట్టుడికింది. పోలీసులు సైతం రైతుల ఇబ్బందులను గుర్తించి చేసేదేమీ లేక చేతులెత్తేశారు. నాలుగు గంటల ధర్నాతో ఇటు రైతులు అటు నిలిచిపోయిన బస్సుల్లోని ప్రయాణికులు నరకయాతన పడ్డారు. కిలోమీటర్ల కొద్ది జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. మరిపెడ బంగ్లాలో ఎక్కడ చూసినా రైతు లే కనిపించారు. భారీ ఎత్తున కర్షకులు కదిలొచ్చి ధర్నాలో పాల్గొన్నారు. ఒక దశలో అధికారులను సైతం చు ట్టుముట్టి కిక్కుమనకుండా చేశారు. కలెక్టర్ రావాలని దిక్కులు పిక్కటిల్లేలా గోల పెట్టారు. దీంతో ఉద్రిక్తత ప రిస్థితి చోటుచేసుకుంది. యూరియా సరఫరాలో స్థానిక అధికారుల వైఫల్యంపై మండిపడ్డారు. రోజుల తరబడి యూరియా కోసం అరిగోస పడుతున్నా గింత పట్టింపేలేదని గగ్గోలు పెట్టారు. గత రెండ్రోజులుగా వ్యవసాయ అధికారులు యూరియా ఇగ వస్తుంది.. అగ వస్తుందని నమ్మిస్తుండడంతో మరిపెడ పీఏసీఎస్‌కు తెల్లవారుజాము నుంచే వివిధ గ్రామాల నుంచి రైతులు సద్దులు కట్టుకొని పెద్ద ఎత్తున చేరుకున్నారు. తొమ్మిది అయ్యాక ఈ రోజు యూరియా రావట్లేదని.. లారీలు రేపు వస్తాయని.. రేపే యూరియా పంపిణీ జరుగుతుందని అధికారులు తెలుపడంతో రైతులకు కోపం కట్టలు తెంచుకుంది. కళ్లెర్ర చేసుకొని ఊగిపోయారు. మరిపెడబంగ్లాలోని సెంట్రల్ పెట్రోల్ బంకు దగ్గరికి రైతులందరు చేరుకొని 365-563 నేషనల్ హైవేపై భారీ ధర్నాకు దిగారు. యూరియా వేస్తేనే పంట ఎదుగుతుందని ఆందోళనకు గురవుతున్న రైతన్నలు ఓ వైపు ఆగమవుతూ ఎంతకైనా తెగించడానికి సిద్ధపడిపోయారు. ఉదయం 10గంటలకు మొదలైన ఆందోళన మధ్యాహ్నం 2గంటల వరకు చేపట్టారు. రైతుల ధర్నాతో ఎన్‌హెచ్‌పై భారీగా వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు చేరుకొని రైతులను బుజ్జగించారు. ససేమీరా అంటూ యూరియా ఇస్తేనే ఇక్కడినుంచి కదులుతామని భీష్మించి ధర్నాకు దిగారు. మరిపెడ సీఐ రాజ్‌కుమార్, ఎస్సై సతీశ్‌గౌడ్, ఏడీఏ విజయ్‌చంద్ర, ఏవో వీరాసింగ్ రైతులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా కోపం చల్లారలేదు. మహిళలు అధికారులను చుట్టుముట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. అధికారులు సైతం మౌనంగా ఉండి పోయారు. చివరి ప్రయత్నంగా ఏడీఏ విజయ్‌చందర్, ఏవో వీరాసింగ్, సీఐ, ఎస్సైలు రైతులను బతిమలాడి రేపు 8వేల యూరియా బస్తాలను తెప్పించి ఊరూరా కౌంటర్లను ఏర్పాటు చేసి సరఫరా చేస్తామని నమ్మకమైన హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ధర్నా విరమించారు. కురవిలో యూరియా కోసం రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కురవి సొసైటీకి సోమవారం యూరియా వస్తుందని అధికారులు తెలపడంతో ఉదయాన్నే రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# 7వ ఆల్ ఇండియా "ప్రిజన్ డ్యూటీ మీట్ – 2025" ను ప్రారంభించిన గవర్నర్.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై మొదటిసారిగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ఎక్స్‌పో మరియు జైలు ఉత్పత్తుల స్టాళ్లను, డ్యూటీ మీట్‌ను ప్రారంభించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సవరణాత్మక సంస్కరణలు ప్రశంసనీయమైనవి. 2024 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంచి ప్రవర్తన కనబరిచిన 231 మంది ఖైదీలను ముందుగానే విడుదల చేయడం జరిగింది. వీరిలో జీవిత ఖైదీలు, ఇతర ఖైదీలు ఉన్నారు. ఇది కేవలం శిక్ష మన్నించడమే కాక, వారికి కొత్త జీవితం ఇచ్చే ఆశాకిరణం. విడుదలైన ఖైదీల పునరావాసం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇంధన స్టేషన్లలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం, మహిళలకు కుట్టుమిషన్లు ఇవ్వడం వంటి కార్యక్రమాలు వారిని తిరిగి సమాజంలో స్థిరపడేలా సాయం చేశాయి. క్షమాభిక్షతో పాటు పునరావాసాన్ని కలిపిన ఈ విధానం నిజమైన సంస్కరణకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం 21 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాల నుండి 1222 మందికి పైగా అధికారులు, సిబ్బంది పాల్గొనడం విశేషం. మొత్తం 36 విభాగాలలో ప్రొఫెషనల్, క్రీడా మరియు సాంస్కృతిక పోటీలు జరుగుతున్నాయి. టెక్నాలజీ ఎక్స్‌పోలో ఆధునిక జైలు సాంకేతిక పరిజ్ఞానాలు ప్రదర్శించబడుతున్నాయి. అలాగే ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఐఏఎస్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హోం) రవి



గుప్తా, ఐపీఎస్, తెలంగాణ డీజీపీ డాక్టర్ జితేందర్, ఐపీఎస్, ఇంటెలిజెన్స్ డీజీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్, బిపిఆర్‌అండ్‌డీ అదనపు డీజీపీ రవి జోసెఫ్ లోక్కు, ఐపీఎస్, ఆర్బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ఐపీఎస్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ మీట్ సెప్టెంబర్ 11 వరకు కొనసాగనుంది. ప్రొఫెషనల్ పోటీలు, బహిరంగ క్రీడలు, ఫైన్ ఆర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలతో జైలు శాఖ సిబ్బంది మధ్య క్రమశిక్షణ, ఐక్యత, స్నేహభావానికి ఇది వేదిక కానుందని తెలంగాణ రాష్ట్ర ప్రిజన్స్ అండ్ సి.ఎస్. డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ తెలిపారు.



# సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా.

**సంగారెడ్డి జిల్లా, :** సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పాత భవనాన్ని కూల్చివేసి అదే స్థలం లో 273. 40 కోట్లతో కొత్త గా 500 పడకల నూతన భవనాన్ని నిర్మించేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా శంకుస్థాపన చేశారు . నిర్మాణ పనులు చేపట్టేందుకు ఇంజినీరింగ్ అధికారులు , వైద్య శాఖ అధికారులతో క్షేత్ర స్థాయి లో మంత్రి దామోదర్ రాజనర్సింహా పర్యటించి దిశానిర్దేశము చేశారు . ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అదనపు %ణవీజు% డా . వాణి , ఇంజినీరింగ్ అధికారులు రవీందర్ రెడ్డి , రెవిన్యూ , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు .

# తీరు మారడం లేదు!

నల్లగొండ): కేసుల విచారణలో జాప్యమూ కారణమే ప్రభుత్వశాఖల్లో అధికారులు, ఉద్యోగుల అవినీతి ఆగడం లేదు. తరచూ ఏసీబీకి పట్టుబడుతున్నా లంచాలు పుచ్చుకునేందుకు ఏ మాత్రం వెనకంజ వేయడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి లంచాలు తీసుకోకుండా పారదర్శకంగా సిటిజన్ చార్టర్ ప్రకా రం పనులు నిర్వహించాల్సిన అధికారులు వాటి ని గాలికివదిలేసి యథేచ్ఛగా అవినీతికి పాల్పడుతూ పనులు చక్కబెడుతున్న తీరు తరచూ వెలుగులోకి వస్తోంది. ఎలాంటి బెదురు లేకుండా ఏకంగా పనిచేసే కార్యాలయాల్లోనే లంచాలు తీసుకుంటూ పట్టుబడుతున్నారు. ఆమ్యామ్యాలు ఇవ్వపోతే నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగినా పనులు కావడం లేదని, అదే దొడ్డిదారిలో అయితే చిటికెలో పనిచేసి పెడుతున్నారనే ఆరోపణలు అన్నిశాఖల అధికారులపై ఉన్నాయి. ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే 'ప్రజావాణి'కి వచ్చే ఫిర్యాదుల్లో లంచాలు ఇవ్వలేనిస్థితిలో ఉన్న బాధితులే ఉంటున్నారని తెలుస్తోంది. గురువారం నల్లగొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరితారెడ్డి తన కార్యాలయంలోనే మ త్స్యసొసైటీ సభ్యుల నుంచి రూ. 20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడడం చర్చనీయాంశమైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ ఏడాది సగటున నెలకో అవినీతి తిమింగలాన్ని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వరుసగా ఏసీబీకి పట్టుబడి ఉద్యోగాలు కోల్పోతున్నా మిగిలిన వారిలో ఏమాత్రం బెదురు ఉండడం లేదు. ఈ ఏడాది తాజాగా చరితారెడ్డి కేసుతో కలిపి 8 ఏసీబీ కేసు లు నమోదవ్వగా, గత ఏడాది 11 కేసులు నమోదయ్యాయి. ప్రధానంగా విద్యుత్, రెవెన్యూ, పోలీసశాఖలోని అధికారులే ఏసీబీకి పట్టుబడుతున్నారు.

# యూరియా అందించి అన్నదాతను ఆదుకోండి

- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** సరైన సమయంలో పంటలకు అవసరమైన మేరకు యూరియా అందించి అన్నదాతను ఆదుకోవాలని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూరియా అందక రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారిని ఉష ను కలిసి యూరియా అందక రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించినట్లు తెలిపారు. కడ్తాల్, ఆమనగల్, తలకొండపల్లి, మాడ్గుల్ మండలాలలో రైతులకు సరిపడా యూరియా అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తద్వారా పంటలను నష్టపోయే పరిస్థితులు తలెత్తుతాయని, రైతులకు వీలైనంత తొందరగా యూరియా అందజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. రైతులు వ్యవసాయ పనులను, పాడి పశువులను వదిలి యూరియా సెంటర్ల దగ్గర రోజుల తరబడి యూరియా కోసం ఎదురు చూస్తున్నప్పటికి రైతులకు మేలు జరిగే చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని అన్నారు. రైతులకు సరైన సమయంలో యూరియా




అందకపోవడంతో పంట దిగుబడి రాదని, తద్వారా వ్యవసాయ పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితులు ఉండవని స్పష్టం చేశారు. రైతులు రోజు మొత్తం యూరియా సెంటర్ల దగ్గర పడిగాపులు కాస్తే ఒకటి, రెండు యూరియా బస్తాలు మాత్రమే దొరకడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. యూరియా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తమాదారం మాజీ సర్పంచ్ సాయిలు, కడ్తాల్ బీసీ మండల అధ్యక్షులు పిప్పళ్ళ వెంకటేష్, గూద పర్వత్ కుమార్ యాదవ్, జంబుల అభిషేక్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీలలో నాంపల్లి గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

- ఆత్మ రక్షణకు, శారీరక దృఢత్వాన్ని తైక్వాండో ఎంతగానో పెంపొందిస్తుంది
- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ఆత్మ రక్షణకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈనెల 7వ తేదీన ఆదివారం నాడు నల్లగొండలోని సన్ లైట్ తైక్వాండో ఆకాడమీ, రవీంద్ర నగర్ నందు నిర్వహించిన నల్లగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్ షిప్ – 2025 పోటీల్లో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థల్లోని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, పథకాలను సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థుల్లో బి.లలిత 3వ తరగతి, దేవ వర్షిణి 3వ తరగతి, ఎ.కీర్తన కుమారి 3వ తరగతి, కె.నిఖిల్ 4వ తరగతి, జి.విగ్నేష్ 4వ తరగతి, జి.జీవన్ 6వ తరగతి, టి.ఆదిత్య 6వ తరగతి విద్యార్థులు గోల్డ్ మెడల్ పథకాలను, పి.కీర్తన 3వ తరగతి, ఇ.దేవానంద్ 3వ తరగతి, డి.అక్షిత్ 5వ తరగతి, జె. మహి సాత్విక్ 6వ తరగతి సిల్వర్ పథకాలను, టి.విగ్నేష్ 3వ తరగతి, పి. హర్షవర్ధన్ 5వ తరగతి, వి.లోకేష్ 6వ తరగతి, సిహెచ్. నిషాంత్ 6వ తరగతి కాంస్య పథకాలను సాధించారు. వీరిని మంగళవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12,13, 14వ తేదీలలో గద్వాల్ పట్టణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు గాంధీజీ విద్యార్థులు




ఎంపికయ్యారని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు జాతీయ స్థాయి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పథకాలను సాధించి పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, రామేశ్వరి, తైక్వాండో ట్రైనర్ నాగిళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని బలరాం నగర్ కాలనీకి చెందిన అంజయ్య (65) అనే వ్యక్తి సోమవారం అనారోగ్యంతో మరణించాడు. సమాచారం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అంజయ్య అకాల మరణం బాధాకరమని నాయకులు పేర్కొన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. వారి తో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వంశీ, జంగయ్య, అమీర్, జంగీర్, యూసుఫ్, మున్నా, నిమేష్, హైమద్, వంశీ, కాలనీ వాసులు ఉన్నారు

# హిందువులకు క్షమాపణ చెప్పాలి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హిందువుల మనోభావాల్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతూ అవమానపరిచిన మంత్రి హిందువులకు క్షమాపణ చెప్పాలని మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ఆధ్వర్యములో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు..భవనం మధుసూదన్ రెడ్డి, మాదగోని నరేందర్ గౌడ్,,నిరుడు రాజరాములు,పందుల యాదయ్య,శేఖర్ గౌడ్,శంకర్,బ్రహ్మచారి, పెరుమాళ్ళ శ్రీరామ్ కుమార్ పాల్గొన్నారు.

# నేడు ఉపాధి పనులపై ఓపెన్ ఫోరం సమావేశం

- ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కాగలరు
- మండల ఎంపీడీవో దండే జితేందర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,(వేములపల్లి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై నేడు ఓపెన్ ఫోరం నిర్వహించబడుతుందని వేములపల్లి మండల ఎంపీడీవో జితేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని గ్రామాల్లో 01 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 వరకు చేపట్టిన పనులకు 31 ఆగస్టు 2025 నుంచి 09 సెప్టెంబర్ 2025 వరకు అన్ని గ్రామాల్లో సామాజిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. సామాజిక బృందం చేసిన తనిఖీ పై ఇలాంటి సందేహాలు ఉన్న నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఓపెన్ ఫోరం నిర్వహించబడుతుంది అన్నారు. కావున అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు...

# కాళోజీ జీవితం స్ఫూర్తిదాయకం

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 9:** ధిక్కారమే జీవితంగా గడిపిన పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజీ నారాయణరావు అందరికీ స్ఫూర్తిదాయకమని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు. కాళోజీ 111వ జయంతి సందర్భంగా మున్సిపల్ ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషా పరిరక్షణకు కాళోజీ సేవలను ఆయన స్మరించుకున్నారు. స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కాళోజీ సాహిత్యం ఎంతో స్ఫూర్తిని నింపిందని కొనియాడారు. సమసమాజ స్థాపన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ భిక్షపతి, ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, టీపీవో దినేష్, శానిటరీ ఇన్ స్పెక్టర్ వనిత, ఆర్ఐ వినయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం



**తుర్కయంజాల్, సెప్టెంబర్ 09:** ఈనెల 17 నుంచి వచ్చేనెల 2వ తేదీవరకు కేంద్ర సర్కార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్వాస్థ్ నారీ... సశక్త్ పరివార్ అభియాన్ (అతివ ఆరోగ్యమస్తు) కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లాలోనూ విజయవంతం చేయాలని డీఎంహెచ్‌వో డా.వెంకటేశ్వరరావు సూచించారు. జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివ ఆరోగ్యమస్తు కార్యక్రమంలో ప్రతి ఒక్క పాలు పంచుకోవాలని సూచించారు. ఈనెల 17, అక్టోబర్ 2న మెగా హెల్త్ క్యాంపులు, 18వ తేదీ నుంచి అక్టోబర్ 1వరకు ప్రతిరోజు 10 ఆరోగ్య క్యాంపులు స్పెషలిస్టు వైద్యులతో నిర్వహించాలన్నారు. నాలుగు పీహెచ్‌సీలు, నాలుగు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఒక సామాజిక ఆరోగయ కేంద్రం, ఒక ప్రైవేటు ఆస్పత్రిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ హెల్త్ క్యాంపుల్లో మహిళల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఆరోగ్య సంరక్షణకు స్క్రీనింగ్, మాతా, శిశు సంరక్షణ స్క్రీనింగ్, రుతుక్రమ సంబంధిత, పోషకాహార అవగాహన, టీబీ స్క్రీనింగ్ వంటి ఆరోగ్య సమస్యలపై హెల్త్ క్యాంపుల్లో వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిర్వహిస్తున్న ఈ హెల్త్ క్యాంపులకు రెడ్‌క్రాస్ సొసైటీ, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, ప్రముఖుల సాయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా.విజయపూర్ణిమ, డా.గీత, డా.విజయలక్ష్మీ, డా.నాగేంద్రబాబు, డా.రాధిక, డా.పూనమ్, డా.రాకేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

బాలానగర్ సీఐ నర్సింహా రాజు





**బాలానగర్, సెప్టెంబర్ 09 (క్రైమ్ మిర్రర్):** సెప్టెంబర్ 13న నిర్వహించనున్న మెగా లోక్‌అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు పిలుపునిచ్చారు. ఈ నెల 8నుండి 13 వరకు నిర్వహించనున్న లోక్‌అదాలత్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మేరకు లోక్‌అదాలత్ తో విలువైన సమయంతో పాటు డబ్బు కూడా ఆదా అవుతుందన్న విషయాన్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ రాజీయే రాజ మార్గమన్నారు.. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. న్యాయ శాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు సంభందిత పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు న్యాయశాఖ పని చేస్తుందన్నారు. అధిక సంఖ్యలో రాజీపడదగిన క్రిమినల్, సివిల్, బ్యాంకులకు సంబంధించి కేసులను లోక్‌అదాలత్‌లో ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు.

# ఘనంగా మహిళ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి జన్మదిన శుభసందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ రాజ్యలక్ష్మి ని శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, 121 డివిజన్ ప్రెసిడెంట్ జ్యోతి, 122 డివిజన్ ప్రెసిడెంట్ నాగమణి, 123 డివిజన్ ప్రెసిడెంట్ విమల, మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ సుప్రజ, నాయకురాళ్లు సౌందర్య, లావణ్య, లక్ష్మమ్మ, పుట్టం దేవి, వల్లి రమణ, నాగ లక్ష్మీ, లక్ష్మీ, మణెమ్మ, సురేఖ, సరితా, జాబీన్, యస్మిన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ లో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు

విఘ్నేశ్వరుని నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజికవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ లోని మహాత్మాగాంధీ నగర్ లో చిన్నోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, తులసి నగర్ లో గోపి ఆధ్వర్యంలో, ఇంద్ర హిల్స్ లో బి ఆర్ ఎస్ వి నాయకులు కళ్యాణ్ ఆధ్వర్యంలో ఇతర కాలనీల్లో ఏర్పాటు చేసిన పలు గణేష్ నిమజ్జన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని విఘ్నేశ్వర స్వామికి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# దళితుల సమస్యలపై పోరాటం



**తుర్కయంజాల్, సెప్టెంబర్ 9:** రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తామని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికిరణ్ అన్నారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన క్రాంతికిరణ్‌ను ఆ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొంద్రు పురుషోత్తం కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో దళితులపై రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల సమస్యలపై పోరాడి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# తిరుపతి లో తబ్లిగీ జమాత్

సమావేశాలను రద్దు చేయండి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి దేవస్థానం వద్ద హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ నిషేధిత ముస్లిం ఉగ్రవాద సంస్థ తబ్లిగీ జమాత్ ఈ నెల 12 నుండి 14 వరకు తిరుపతిలో నిర్వహించబోతున్న సమావేశాన్ని వెంటనే రద్దు చేయాలని రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో 26 జిల్లాలు ఉన్నప్పటికీ ఆధ్యాత్మిక రాజధాని తిరుపతిలో మత విద్వేషాలు చెలరేగే విధంగా నిషేధిత అన్యమత సంస్థకు తబ్లిగీ జమాత్‌ను కార్యక్రమ అనుమతులు ఇవ్వడం అన్యాయమని, తక్షణం అనుమతులు వెనక్కు తీసుకోవాలని, తక్షణం ప్రభుత్వం స్పందించకపోతే సమావేశాలను ప్రత్యక్షంగా అడ్డుకుంటామని ఆంజనేయులు స్పష్టం చేశారు.

# లడ్డు ప్రసాదం కైవసం చేసుకున్న సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో కొలువై నవరాత్రులు పూజలందుకున్న వినాయక లడ్డు ప్రసాదాన్ని ఒకలక్ష పదకొండు వేళా రూపాయలకు (1,11,000) లకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ వినాయకుడి లడ్డు ప్రసాదం నవరాత్రులు పూజలందుకోవడంతో ఆ లడ్డును పొద్దినవారు మంచి శుభపరిణామాలు కలుగుతుందని అపారమైన నమ్మకం ఆ నమ్మకంతో ఈ రోజు లడ్డును పొందే భాగ్యం నాకు దక్కిందని అన్నారు. వినాయకుడి కృపతో అన్ని విజయాలు కలగాలని నాకు ఈ అవకాశం కల్పించిన ఎలమ్మబండ వినాయక భక్త బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు.





# టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో కాళోజి జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 09: కాళోజి నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని స్థానిక టీఎన్జీవోస్ భవన్ నందు టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ దెక్క నరసింహారావు, సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక భారతీయ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ఫాసిస్ట్ వ్యతిరేకి మరియు తెలంగాణ రాజకీయ కార్యకర్త అయిన మహోన్నత వ్యక్తి కాళోజీ నారాయణరావు అని, భారత ప్రభుత్వం 1992లో ఆయనకు పద్మవిభూషణ్ అవార్డు ద్వారా సత్కరించిందని, తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిడం ద్వారా నేడు ప్రజలు తెలంగాణ భాష దినోత్సవం జరుపుకోవటం సంతోషించదగ్గ అంశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితంగానే తెలంగాణకు నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని అటువంటి మహోన్నత వ్యక్తుల్లో కాళోజీ నారాయణరావు అగ్ర గన్యులని, వారు తెలంగాణకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అంజిబాబు పాషా హరీష్ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వీరేందర్ గౌడ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు - (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**



# ప్రధానమంత్రి మోడీకి పాలాభిషేకం చేసిన కంచి మహేందర్

■ ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

బాలానగర్, 09 సెప్టెంబర్ (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం దేశ ప్రజలందరికీ ఎంతో మేలు చేస్తుంది అని సాధారణ కుటుంబాల జీవన వ్యయాన్ని తగ్గించడమే కాకుండా వ్యాపారులకు, రైతులకు కూడ ఊరటనిస్తుంది అని తెలియజేశారు. ప్రజల హితాన్ని కోరే ప్రధానమంత్రి మోడీ సేవలు ఎల్లప్పుడూ పేదలకు అనుకూలంగా ఉంటుందని తెలియజేసారు. దేశంలో పేదలు అనుభవిస్తున్న ఆర్థిక బాధలను చూసి కేంద్రం భారీ స్థాయిలో జిఎస్టి తగ్గుదల చేయడం తో సామాన్యులకు భారీ స్థాయిలో మేలు జరగడంతో ఫతేనగర్ డివిజన్ బిజెపి శ్రేణులు భారీ సంఖ్యలో చేరుకొని మోడీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, కూకట్ పల్లి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ జిఎస్టి 28%, 12 % స్లాబులతో ఉండడంతో ముఖ్యంగా పేద ప్రజలుపై పడుతున్న ఆర్థిక భారం పడుతున్న విషయాన్ని గ్రహించి 5% చేయడంతో పేద ప్రజలపై భారీగా భారం తగినట్లు అయింది. దీనితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కంచి మహేందర్ పిలుపుమేరకు భారీ స్థాయిలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ బిజెపి నాయకులు రఘు యాదవ్, సతీష్ గౌడ్, బానిష్, రఘు, శివ, ఉషారాణి, మహాలక్ష్మి, అశోక్, వినీత్ యాదవ్, బత్తి రమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెదనాన్న పేరు భూమి నాకు ఇప్పించి న్యాయం చేయండి

■ కౌలు దారులకు అక్రమ పట్టా చేయొద్దని గ్రామస్తుల డిమాండ్



నూతనకల్ (క్రైమ్ మిర్రర్): పెద్దమ్మ, పెద్దనాన్నలు చనిపోగా వారి వారసుడుగా తల కొరివి పెట్టడంతో పాటు వారి కర్మ కాండలు నిర్వహించిన తనకు రావలసిన భూమిని కౌలు చేస్తున్న రైతుతోపాటు ముగ్గురు వ్యక్తులు దొంగ కాగితాలు సృష్టించి పహానిలో నమోదు చేయడంతో పాటు ఆ వ్యక్తుల పేరు మీద మూడు ఎకరాల ముప్పై (3-30) గుంటలు పట్టా చేసుకునేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని మాచినపల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు. బాధితుడు,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గంగదారి బుచ్చయ్య, గంగదారి పాపమ్మ లు మృతి చెందగా వారికి కన్న పిల్లలు లేకపోవడంతో కుల,గ్రామ పెద్దల నిర్ణయం మేరకు గంగదారి రమేష్ వాళ్ల పెద్దమ్మ, పెదనాన్నలకు తల కొరివి పెట్టడంతో పాటు దశదినకర్మ కార్యక్రమాలను తన సొంత ఖర్చులతో నిర్వహించారు.గ్రామ పెద్దలు,ప్రజల నిర్ణయించి రాసిన వీలునామా ప్రకారము వారి పెద్దమ్మ పెదనాన్నల పేరు మీద గల భూమిని రమేష్ కు పట్టా చేయించి అప్పగించాల్సి ఉండగా గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ఆ భూమికి బూటకపు పత్రాలను తయారు చేయించి పహానిలో వారి పేరు మీదగా నమోదు చేయించి అక్రమ పట్టా చేసుకునేందుకు ప్రయత్నిస్తుండగా విషయం తెలుసుకున్న రమేష్, గ్రామస్తులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి ధర్నా నిర్వహించారు. భూమిపై హక్కులు రమేష్ కే ఉన్నాయని తహసిల్దార్ శ్రీనివాసరావు కు తెలియజేశారు. తమ పెద్దమ్మ, పెదనాన్నలకు కర్మకాండలు నిర్వహించిన రమేష్ కే భూమిపై హక్కులు ఉన్నాయని సరియైన విచారణ చేపట్టి రమేష్ కు న్యాయం జరిగేలా, రమేష్ పేరు మీదనే భూమి పట్టా చేయించాలని గ్రామస్తులంతా మూకుమ్మడిగా వినతి పత్రాన్ని అందజేశారు.తహసిల్దార్ శ్రీనివాసరావు స్పందించి మాట్లాడుతూ విషయాన్ని పరిశీలించి నివేదికలను ఉన్నతాధికారులకు తెలియజేసి రమేష్ కు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నిమ్మనకోటి ముత్తయ్య, వి లింగయ్య, జి.కొమురయ్య,జి. మల్సూరు, లక్ష్మీనర్సు, పుల్లయ్య, కృష్ణయ్య, వెల్పుల చిన్న అవిలయ్య, లింగయ్య, పుల్లయ్య, మల్లయ్య, రామనర్సు, కోటయ్య సైదులు వందలాది మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# ఇంట్లోని చెత్తను స్వచ్ఛ ఆటో కార్మికులకు అందించాలి

■ బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర

గండిపేట(క్రైం మిర్రర్): ప్రతి రోజు తమ ఇంట్లోని చెత్తను ఇంటి వద్దకు వచ్చే చెత్తసేకరణ కార్మికులకు అందించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్‌లోని శ్రీకృష్ణ కాలనలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. పీరంచెరువు ప్రధాన రహదారిపై పబ్లిక్ టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.కుమార్, జి.వెంకటరెడ్డి, వార్డు ఆఫీసర్ ఎం.యాదయ్య, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వర్సిటీలో ఘనంగా కాళోజీ జయంతి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి.హెచ్. విద్యాసాగర్ కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కాళోజీ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. కాళోజీ నారాయణరావు బహుభాషా కోవిదుడని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తెలంగాణ భాషా దినోత్సవం (ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి) పురస్కరించుకొని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూతెలంగాణ యాస ,భాష, అస్తిత్వంకోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి. తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించిన ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్న అందుకు చాలా సంతోషకరం అని , పూలమాలలతో చిత్రపటానికి వేయడం జరిగినది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలోఆవుల జానయ్య, విద్యా కమిటీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, ఉపాధ్యాయులు లుకేందర్ రెడ్డి, దొడ్డికైలాసం ,యుగేందర్ రెడ్డి, లచ్చిరెడ్డి,విజయలక్ష్మి,యాదగిరి రెడ్డి, యశోదరా రెడ్డి, రాధా, రవీందర,సంతోష , వెంకటేశం బుచ్చయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఊరగుట్ట నేచర్ పార్క్‌ను పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయాలి

■ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 09:** ఊరగుట్ట నేచర్ పార్క్ ను పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఇల్లందు మండలం సుభాష్ నగర్ లోని ఊర గుట్ట నేచర్ పార్క్ ను సందర్శించి, అక్కడ పర్యాటకులను ఆకర్షించడానికి, నేచర్ పార్క్ అభివృద్ధి కి అవకాశాలు, భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యక్రమాలను సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఊరగుట్ట నేచర్ పార్క్ జిల్లాలో సహజసిద్ధమైన అద్భుత సౌందర్యాన్ని కలిగిన ప్రదేశమని, దీనిని సక్రమంగా అభివృద్ధి పరచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించే అవకాశముందని పేర్కొన్నారు. పార్క్ అభివృద్ధి ద్వారా పర్యాటక రంగంలో పురోగతితో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ఊరగుట్ట నేచర్ పార్క్ లో ట్రెక్కింగ్ మార్గాలు, జిప్ లైన్, ప్లే ఏరియా, అడ్వెంచర్ స్పోర్ట్స్ వంటి వినోదాత్మక వసతులు ఏర్పాటు చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యువత, కుటుంబాలు, విద్యార్థులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో ఆకర్షితులయ్యేలా వినోదం, భద్రత, విశ్రాంతి అంశాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్క్ లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, చెత్త నిర్వహణ వంటి ప్రాథమిక వసతులు తప్పనిసరిగా కల్పించబడాలని తెలిపారు. పార్క్ లో ఏర్పాటయ్యే స్టాల్స్, ఫుడ్ కార్నర్స్, హ్యాండీక్రాఫ్ట్ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు వంటి వాటిని స్వయం సహాయక సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్థికాభివృద్ధి కలుగుతుందని, స్థానిక మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఊరగుట్ట నేచర్ పార్క్ ను జిల్లాలో పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడం లక్ష్యమని, దీనిద్వారా జిల్లా పర్యాటక రంగం అభివృద్ధికి కొత్త దారులు తెరవబడతాయని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ రవి, ఎఫ్ డి ఓ కరుణాకర చారి, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామ రెడ్డి, ఏం పి డి ఓ ధన్సిగ్ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉంజుపల్లి గ్రామంలో విషాదం

- మిషన్ భగీరథ ట్యాంక్ సంపులో దిగి ఇద్దరు కార్మికులు మృతి
- మరో ఇద్దరి పరిస్థితి విషమం భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 09:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధి లోని ఉంజుపల్లి గ్రామంలో జరిగిన దుర్ఘటనతో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.ప్రత్యక్షులు గ్రామస్తులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఉంజు పల్లి గ్రామంలో నూత నంగా మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం జరుగుతుందని,హెడ్ ట్యాంక్ (సంపు)లో మోటార్ అమర్చేందుకు సంపులో దిగిన కార్మికుడు ఎంతకీ పైకి రాకపోవడంతో మరో ఇద్దరు కార్మికులు సంపులోకి దిగారని సంపులో దిగిన కార్మికులకు ఆక్సిజన్ అందక ప్రమాదంలో ఉన్నారనే గ్రహించిన కార్మికులు అరుపులు కేకలు వేయడంతో అటువైపు వెళుతున్న గ్రామస్తుడు కార్మికులను కాపాడేందుకు సంపులో దిగాడు.ఈ క్రమంలో నలుగురు కార్మికులు ప్రమాదంలో ఇరుక్కుపోయారు. పైన ఉన్న కార్మికుల గ్రామస్తులు ప్రమాదంలో ఉన్న కార్మికులను సంపులో నుండి బయటకు తీసి అపస్మారక స్థితిలో ఉన్న నలుగురిని హుటాహుటిన చర్ల ప్రభుత్వ వైద్యశా లలకు తరలించారని తెలిపారు.నలుగురిని పరీక్షించిన వైద్యులు ఇద్దరు వ్యక్తులు మృత్యువాత పడ్డారని, మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో 108 అంబులెన్స్ ద్వారా భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు పంపించామని వైద్యులు తెలిపారు. ఈ ఘటనలో మృత్యువాతకు పడిన ఇద్దరు కార్మికులలో మృతులు నీలం తులసీరామ్, కాకా మహేష్ గా గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న చర్ల పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల వివరాలను తెలుసుకున్నారు.ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వివరాలు సేకరించి మృతులను పోస్టుమార్టం నిమిత్తం పంపించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## ప్రజల అవసరాలను తెలుసుకోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం

- రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల అవసరాలను తెలుసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్ ప్రాంతానికి చెందిన వాసులు మంగళవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. మార్కండేయనగర్ హనుమాన్ దేవాలయం నుంచి బాబుల్‌రెడ్డినగర్ బాదాం రాములు షాప్ వరకు డ్రైనేజీ, సీసీ రోడ్డు సమస్య చాలా ఉందని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. తమతమ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టిసారిస్తు నాణ్యత ప్రమాణాలు పాటించి పూర్తి చేసేలా చూసుకోవాలన్నారు. బాబుల్‌రెడ్డినగర్ వాసుల అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జీహెచ్ఎంసీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్, పల్లపు జగన్, రవిముదిరాజ్, ఒరుగంటి మల్లేష్, సురేష్, దుర్గాప్రసాద్, నవీన్, యాదయ్య, బక్కారెడ్డి, జంగీర్, ఆంజనేయులు, రాకేష్, గిరి, పోలా ప్రభాకర్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకుల ప్రజాభిప్రాయ సేకరణ, పర్యటన

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ ముప్కిం చెరువును బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ ఆస్తులను, నీటి వనరుల సంరక్షణకు, ప్రకృతి నుంచి సంభవించే విపత్తుల నుంచి ప్రజలను, ప్రజల ఆస్తు పాస్తులను కాపాడే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రధభుత్వం ఒక ప్రత్యేక చట్టం ద్వారా హైడ్రా అనే సంస్థను నెలకొల్పడం సంతోష పడవలసిన విషయం కాగా, ఈ మధ్యకాలంలో కామారెడ్డిలో జరిగిన ప్రకృతి విపత్తు ఇప్పటికీ ప్రజల కనుల ముందే కనపడుతూ ఉందన్నారు. అట్లాంటి విపత్తు గనుక మణికొండ పురపాలక సంఘం పరిధిలో తలెత్తుతే మణికొండ పరిస్థితి ఒకసారి ఆలోచించవలసిన అవసరం చాలా ఉందన్నారు. కామారెడ్డిలో వరద నీరు పోవడానికి అవకాశం ఉన్న కారణంగా ప్రాణ నష్టం జరగలేదు. కానీ మణికొండ పురపాలక సంఘం పరిధిలో, సమీపంలో ఉన్న గొలుసు కట్టు చెరువు లైనటువంటి ముప్కిం చెరువు, ఖాజాగూడా చెరువు, భగీరథ చెరువు, మణికొండ ఎల్లమ్మ చెరువు, నెక్నాంపూర్ చిన్న చెరువు, పెద్ద చెరువులని నీటితో పాటు



బుల్కాపూర్ నాలా, పందెం వాగు నాలాలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందే లక్ష్మణ్‌రావు, సంఘం శ్రీకాంత్, యాలాలకిరణ్ , గోరుకంటి విఠల్, బొడ్డు శ్రీధర్, మొహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, బాబురావు, మహేందర్, తిరుపతి, దేవి తదితరులున్నారు..

## పుట్టినరోజు సందర్భంగా 50 కిలో ల బియ్యం పంపిణీ




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ చెందిన సీనియర్ బిజెపి నాయకుడు గుండాల నరేష్ కూతురు గుండాల సాధికా నాలుగవ పుట్టిన రోజును పురస్కరించుకొని నార్కట్పల్లి ఆదరణ వృద్ధాశ్రమం లో 50 కేజీల రైస్ బ్యాగ్ మరియు అరటి పండ్లు తన మిత్రులతో కలిసి పంపిణీ చేశారు.

## బూర నర్సయ్య ని కలిసిన బిజెపి నాయకులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర నూతన బిజెపి కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వేముల అశోక్ అన్నగారులకు శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి పబ్బు వెంకన్న గౌడ్ కట్టంగూరు మండల అధ్యక్షులు నీలం నాగరాజు నకిరేకల్ టౌన్ మాజీ అధ్యక్షులు పల్స శ్రీను బిక్షం తదితరులు సత్కరించడం జరిగింది



## మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో కాళోజీ జయంతి వేడుకలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక వేషాధారణలతో ఆకట్టుకున్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ యాస, భాష ఎంతో మధురమైన తెలంగాణ తెలుగు అని, కాళోజి నారాయణరావు తెలంగాణ తెలుగు భాషా సాహిత్యం కోసం చేసిన కృషి అపారమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నిరంజన్, శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్‌రెడ్డి, నాయకులు రవికాంత్‌రెడ్డి, గంగాధర్, శివగంగా,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవీఎంల గోడౌన్‌ను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రై మాసిక తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్, భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్‌లు, ఎన్నికల సమాగ్రీని గదులను పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ గోడౌన్ సీల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి యంత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహసీల్దార్, వేర్ వేర్‌హౌస్ ఇన్‌చార్జీ బొమ్మ రాములు, ఎలక్షన్ సూపరెంటెంట్ రాజేందర్‌రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు మాజీ అధ్యక్షులు అంజన్‌కుమార్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, కోరని బాలరాజ్, తయార్, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రో పాఠశాలలో తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులతో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో వాడుతున్న భాష పై జరుగుతున్న అణచివేతకు దిక్కర స్వరమై తెలంగాణ భాష యాసను ఉనికిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి ని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలంగాణ విమోచన ఉద్యమాలలో నిజాం ప్రభుత్వాన్ని తన అక్షరాన్ని ఆయుధంగా మార్చి నిజాం నిరంకుశ పాలన ధిక్కరించిన ప్రజా కవి , కాళోజీ నారాయణ రావు అని , జనం గోస ను తన గొడవగా మార్చి తెలంగాణ ప్రజలలో చైతన్యం నింపిన కవి అని తెలంగాణ ప్రజల పక్షం నిలిచి ప్రజా గొంతుకై ప్రజలకై బతుకు దార పోసిన మహాకవి అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఫ్రేయర్ ఎనర్జీ సోలార్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ ప్రారంభం

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** దేశంలో అగ్రగామి రూఫ్‌టాప్ సోలార్ సంస్థ ఫ్రేయర్ ఎనర్జీ ఖమ్మం నగరంలో తొలి సోలార్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ ను ప్రారంభించింది. ఇప్పటి వరకు సంస్థ తెలంగాణలో 3.2 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్టులు అమలు చేసింది. అందులో 0.85 మెగావాట్లు ఖమ్మంలోనే ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం 2030 నాటికి 12,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ఫ్రేయర్ ఎనర్జీ 2027 నాటికి తెలంగాణలో 15 మెగావాట్ల సామర్థ్యం సాధించేందుకు ప్రణాళికలు రూపొందించింది.ఈ సెంటర్ ద్వారా ప్రజలు సోలార్ టెక్నాలజీని ప్రత్యక్షంగా చూసి అర్థం చేసుకొని నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని సహ వ్యవస్థాపకురాలు రాధికా చౌదరి తెలిపారు.ఇప్పటికే దేశవ్యాప్తంగా 100 మెగావాట్లకు పైగా రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు అమలు చేసిన ఫ్రేయర్ ఎనర్జీ త్వరలో మరిన్ని నగరాల్లో ఇలాంటి సెంటర్లను ఏర్పాటు చేయనుంది.

